క్లుప్తంగా

పరామర్శ


దేశమ్మను ఓదార్చుతున్న కృపాలక్ష్మి

కార్వేటినగరం: ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన సమాచారాన్ని అందుకున్న జీడీనెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కళత్తూరు కృపాలక్ష్మి పాదిరుకుప్పం గ్రామానికి వెళ్లి సాయిసందీప్(27) మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సందీఫ్ తల్లి దండ్రులు దేశమ్మ, చిరంజీవిని ఓదార్చారు. అన్నివిధాలుగా అండగా నిలుస్తానని వారి కుటుంబానికి భరోసా కల్పించారు.

వలంటీర్ రాజీనామా


రాజీనామా పత్రాన్ని చూపుతున్న వినోద్

నగరి: టీడీపీ నేతల వేధింపులు తట్టుకోలేక, ముఖ్యమంత్రి జగన్‌పై జరిగిన దాడిని నిరసిస్తూ నగరి మున్సిపల్ పరిధి, టీఆర్ కండ్రిగకు చెందిన వలంటీర్ వినోద్‌కుమార్ రాజీనామా చేశారు. ఆదివారం తన రాజీనామా పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ మంజునాథ్‌గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నేతల వేధింపులు ఎక్కువయ్యాయని, ప్రస్తుతం ముఖ్యమంత్రిపైనే దాడి చేశారని, ఇది చాలా బాధాకరమని, దీన్ని నిరసిస్తూ తాను రాజీనామా చేసినట్టు తెలిపారు.

రోడ్డుప్రమాదంలో రిటైర్డ్ ఉద్యోగికి తీవ్రగాయాలు

వెదురుకుప్పం: మండలంలోని ఎర్రగుంట పల్లె సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ఉద్యోగికి గాయాలయ్యాయి. ఎంఎంపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి బండి శ్రీనివాసులురెడ్డి తిరుపతి నుంచి కారులో ఇంటికి బయలుదేరాడు. ఎర్రగుంటపల్లె సమీపంలోని కనుమ వద్ద ప్రమాదవశాత్తు కారు కల్వర్టును ఢీకొని కాలువలోపడింది. ప్రమాదంలో శ్రీనివాసులురెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. కారు పూర్తిగా దెబ్బతింది. స్థానికులు గాయపడిన అతన్ని తిరుపతికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దేవరెద్దు మృతి

వెదురుకుప్పం: నల్లవెంగనపల్లె పంచాయతీ కొండారెడ్డి గ్రామంలో పెద్ద కామసాని కనుగొండరాయ స్వామి ప్రతి రూపంగా కొలిచే దేవరెద్దు శనివారం రాత్రి మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆదివారం కామసాని వంశస్తుల సంప్రదాయం ప్రకారం దేవరెద్దుకు అంతిమ సంస్కారాన్ని చేశారు. కామసాని వంశస్తులే కాకుండా చుట్టు పక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.


గజమాలతో మంత్రిని సత్కరిస్తున్న నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆర్‌కే రోజా


సమావేశానికి హాజరైన జనం

ఆదర్శనీయం.. అంబేడ్కర్ ఆశయం

- మంత్రి ఆర్కేరోజా
- నగరిలో అంబేడ్కర్‌కు నివాళి

నగరి : అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదర్శనీయులని మంత్రి ఆర్కేరోజా అన్నారు. ఆదివారం నగరి రూరల్ మండలం, తడుకుపేటలో జెడ్పీటీసీ సభ్యులు గాంధీ ఏర్పాటుచేసిన అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆమె హాజరయ్యారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి ఉన్నత స్థానాలకు ఎదిగి రాజ్యాంగాన్ని రచించి దేశానికి బహుమతిగా అందించిన నేత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ ఆశయాలను ఆచరించి తన పాలనలో అమలు చేశారని వివరించారు. గత ఎన్నికల సమయంలో జెడ్పీటీసీ గాంధీ తన గెలుపునకు ఎంతో కృషి చేశారన్నారు. పార్టీ విజయానికి అంకితభావంతో పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంత్రి ఆర్కేరోజా భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి, మంత్రి సోదరుడు రామ్‌ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ భార్గవి, మండల పార్టీ అధ్యక్షుడు సుదర్శననాయుడు, వైస్ ఎంపీపీ కన్నియప్ప, మండల సచివాలయ కన్వీనర్ హరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బైపాస్‌రోడ్డులో..

అంబేడ్కర్ జీవితం అనుసరణీయమని ఎన్నికల అధికారి, ఆర్డీఓ వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని బైపాస్ రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.

నెత్తం కండ్రిగలో..

మున్సిపల్ పరిధిలోని నెత్తం కండ్రిగలో ఆదివారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మాజీ ఎంపీటీసీ ధనపాల్ రెడ్డి, ఆస్పత్రి కమిటీ డైరెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.

శ్రీరంగరాజపురంలో..

శ్రీరంగరాజపురం: స్థానికంగా ఉన్న డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నేతలు, దళిత సంఘాలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు. క్షీరసముద్రం గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న అంబేడ్కర్ విగ్రహాన్ని దళిత నాయకుడు రాజన్ ప్రారంభించారు. పెద్దతయ్యూరు, కొత్తపల్లిమిట్ట, మర్రిమల్లి, యూఎం.పురం, ఎస్ఆర్.పురం, ఒడ్డుపల్లి, ముద్దుకుప్పం, అంకనపల్లి, మంగుంట, కటికపల్లి గ్రామాల్లో అంబేడ్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు.


జీడీ నెల్లూరులో కృపాలక్ష్మి

జీడీ నెల్లూరులో..

గంగాధర నెల్లూరు: మండలం కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి ఎంపీపీ అనిత నివాళులర్పించారు. మండల పార్టీ కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు, సర్పంచ్ సుబ్రహ్మణ్యం యాదవ్, అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కర్త ఢిల్లీ కుమార్, నేత మదన్‌రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

పెనుమూరులో..

పెనుమూరు(కార్వేటినగరం): నెనుమూరులో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎంపీపీ హేమలతా రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, మహాసముద్రం సురేష్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు గోవిందరెడ్డి, జెడ్పీటీసీ దొరస్వామియాదవ్, జేసీఎస్ కన్వీనర్ హరికృష్ణ, వడ్డెర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మనోహర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దాము, వైస్ ఎంపీపీ కోదండ, యూత్ అధ్యక్షుడు లోకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: మండలకేంద్రంలో వైఎస్సార్‌సీపీ నేతలు కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేవళంపేటలో స్థానిక సర్పంచ్ గోవిందయ్య ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. జెడ్పీటీసీ సుకుమార్, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు రామయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, , జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ బట్టే సుబ్రమణ్యం, ఎంపీటీసీ మునిచంద్రారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, సర్పంచ్ గోవిందయ్య, పేట ధనంజయరెడ్డి పెద్దిరెడ్డి, గోవిందన్, సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శివాజీ, ఏఎంసీ డైరెక్టర్ గోవిందరెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు గణపతిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు జగదీశ్‌రెడ్డి, వెంకటేశ్, హరినాథ్, మధు పాల్గొన్నారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం: శ్రీకావేరిరాజుపురంలో గ్రామస్తులు, హెచ్ఎం వెంకటేషన్ నివాళుర్పించారు. పాలసముద్రం దళితవాడలో జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, సర్పంచ్ అయ్యప్ప నివాళులర్పించారు.

కార్వేటినగరంలో..

కార్వేటినగరం: గాండ్లమిట్ట కూడలిలో కార్వేటినగరం పెద్దదళితవాడ యువత ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలల వేసి ఈ జీడీనెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి నివాళులర్పించారు. టీకేఎం పేట, పాదిరికుప్పం, గోపిశెట్టిపల్లి గ్రామాల్లో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు అంబేడ్కర్ యువజన సంఘనాయకులు నివాళులర్పించారు. పీహెచ్‌డబ్ల్యూ యువత ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు. ఎంపీపీ లత, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు, ధనంజయవర్మ, లోకనాథరెడ్డి, శివప్రకాష్, చందురాజు, అమీద్, ధనంజయరెడ్డి, జగదీష్‌రెడ్డి, పట్నం ప్రభాకర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ఆకుల గోపి, మొదలియార్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సుగుణమ్మ, సర్పంచ్ దివ్య పాల్గొన్నారు.

నింద్రలో...

నింద్ర: మండల కేంద్రమైన నింద్ర జగనన్న కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ దీప పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శుభ, మండల కన్వీనర్ వేణురాజు, నాయకులు శ్యామ్‌లాల్, మేరి, విజేష్, పాల్గొన్నారు.

దేశ ప్రగతికి దిక్సూచి రాజ్యాంగం

పుత్తూరు: వడమాలపేటలో ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి రామ్‌ప్రసాద్‌రెడ్డి గజమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.


నగరి : అంబేడ్కర్ విగ్రహానికి పూలదండ వేస్తున్న ఆర్డీఓ వెంకటరెడ్డి


పాలసముద్రంలో..


నగరి: నెత్తం కండ్రిగలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో గ్రామస్తులు


నింద్రలో ..

బాబుది గంటకో హామీ..


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి రోజా

పుత్తూరు: చంద్రబాబుది గంటలో హామీ..పూటకో నాటకమని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక యువజన క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. ఆదివారం సాయంత్రం మున్సిపాలిటీ 27వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరాపురం, రాచపాలెం, బొజ్జనత్తం, వడ్డిండ్లు, దళితవాడ, ఆదిఆంధ్రవాడల్లో ఆమెకు మహిళలు కర్పూర హారతులతో స్వాగతం పలికారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి గత ఐదేళ్ల జగనన్న పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. నగరి ఎమ్మెల్యేగా తనకు, చిత్తూరు ఎంపీగా రెడ్డెప్పకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. అనంతరం రైల్వే అధికారులను ఒప్పించి ఈశ్వరాపురం వద్ద అండర్‌బ్రిడ్జిని ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు మంత్రి రోజాను గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి ఓటమిని ఒప్పుకోవడమే

నగరి : ముఖ్యమంత్రి జగన్‌పై కూటమి పార్టీలు దొంగదారిన దాడిచేయడం చూస్తుంటే వారి ఓటమిని ఒప్పుకున్నట్లేనని రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి అన్నారు. సీఎం జగన్‌పై దాడిని ఖండిస్తూ నాయకులు, కార్యకర్తలతో కలిసి టవర్‌క్లాక్ సెంటర్‌లో ఆదివారం ఆయన నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.





శ్రీరంగరాజపురం: కొత్త అంబేడ్కర్ విగ్రహం వద్ద యువత కేరింతలు, వెదురుకుప్పంలో.., పెనుమూరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళ్లు అర్పిస్తున్న నాయకులు, అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి

మీ ఇంటి బిడ్డగా అశీర్వదించండి



ఆపిల్ పండ్ల గజమాలతో స్వాగతం, బత్తాయిపండ్లతో కృపాలక్ష్మికి స్వాగతం

- నా జీవితం మీ సేవకే అంకితం
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

గంగాధర నెల్లూరు: పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ఏకైక వ్యక్తి సీఎం జగనన్న అని, సంక్షేమ పాలనకు చిరునామా అని గంగాధర నెల్లూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. రాష్ట్ర గ్రీనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గుణశేఖర్‌రెడ్డి, నియోజక వర్గం యువత అధ్యక్షుడు ఢిల్లీకుమార్ ఆధ్వర్యంలో ఆపిల్ పండ్లమాలతో స్వాగతం పలికారు. దళితవాడలో వైస్ ఎంపీపీ హరిబాబు ఆధ్వర్యంలో బత్తాయి పండ్ల గజమాల వేసి పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. కృపాలక్ష్మీ మాట్లాడుతూ మహిళా పక్షపాతి జగనన్న అని, రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వం కావాలంటే రానున్న ఎన్నికల్లో జగనన్నను మరోసారి సీఎం చేసుకుందామని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎంపీపీ అనిత, జెడ్పీటీసీ లక్ష్మీప్రియ, మండల పార్టీ కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వేల్కూరు బాబురెడ్డి, జిల్లా రైతు అధ్యక్షుడు వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ హరిబాబు,జిల్లా అధికార ప్రతినిధి కోదండన్ , సర్పంచ్ వీసీ సుబ్రమణ్యం, మదన్‌రామ్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ మోసస్, కుట్టి, గోవింద రెడ్డి, వెంకటేష్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, నేతలు మునిరాజారెడ్డి, చిన్నమ రెడ్డి, మదన్, జగదీష్ బాబు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి


ఎన్నికల ప్రచారంలో మధుసూదనరెడ్డి

పుత్తూరు: ప్రజారంజక పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మధుసూదనరెడ్డి ఓటర్లను కోరారు. ఆదివారం పుత్తూరు మండలం శిరుగురాజుపాళెంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాదరణ ఓర్వలేకే దాడి

గంగాధర నెల్లూరు: సీఎం జగన్‌పై దాడి పిరికిపంద‌ల చర్య అని జీడీనెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అభివర్ణించారు. మండల కేంద్రంలో సీఎంపై జరిగిన దాడిని నిరసిస్తూ మండల నాయకులతో కలిసి శాంతియుత నిరసన తెలిపారు. జగనన్న త్వరగా కోలుకోవాలని వేంకటేశ్వరస్వామిని ప్రార్థించారు. ఎంపీపీ అనిత, మండల పార్టీ కన్వీనర్ పూర్ణచంద్రారెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి నీతిమాలిన చర్య


నింద్ర: సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి నీతిమాలిన చర్య అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం మండల కేంద్రం నింద్రలో పార్టీ నేతలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, మండల కన్వీనర్ వేణురాజు, జిల్లా పార్టీ కార్యదర్శి మేరి, సింగిల్‌విండో చైర్మన్ మునికృష్ణారెడ్డి, ఎంపీటీసీ విజేష్, నాయకులు శ్యామ్‌లాల్, వీరయ్య, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెనుమూరులో..

పెనుమూరు(కార్వేటినగరం): మండల కేంద్రంలో ఆదివారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిరసనలు తెలిపారు. మండల పార్టీ కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్ రెడ్డి, జెడ్పీటీసీ దొరస్వామియాదవ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు దాము, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, నేత సురేష్‌రెడ్డి పాల్గొన్నారు. చంద్రబాబు నీచరాజకీయానికి సీఎం జగన్‌పై దాడి సంఘటన దర్పణం పడుతుందని నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు యశోదారెడ్డి విమర్శించారు.

పాలసముద్రంలో..

పాలసముద్రం: బలిజకండ్రిగలో జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులు నిరసన చేపట్టారు. మండల కన్వీనర్ తులసియాదవ్, జెడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, రైతు భరోసా చైర్మన్ పోలయ్య, సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, అయ్యప్ప, లిల్లీ, చంద్రశేఖర్‌రాజు, సుబ్రమణ్యరెడ్డి, సుమన్‌రాజు, వేణు, రవిరెడ్డి, కుట్టి, అరుల్, చిన్నపరాజు, బాలక్రిష్ణ, షణ్ముగరెడ్డి, నరసింహనాయుడు, వడివేలురెడ్డి, సుబ్రమణ్యం, వరదరాజు, నరసింహరాజు, నాగరాజు, పాల్గొన్నారు.


జీడీ నెల్లూరులో మాట్లాడుతున్న కృపాలక్ష్మి

వెదురుకుప్పంలో..

వెదురుకుప్పం: వెదురుకుప్పంలో వైఎస్సార్‌సీపీ నేతలు నిరసన తెలిపారు. జెడ్పీటీసీ సుకుమార్, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు రామయ్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ నారాయణరెడ్డి, మండల కన్వీనర్ సుబ్రమణ్యం, ఎంపీటీసీ మునిచంద్రారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, సర్పంచ్ గోవిందయ్య, సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు శివాజీ, నేతలు పేట ధనంజయరెడ్డి పెద్దిరెడ్డి, గోవిందన్, ఏఎంసీ డైరెక్టర్ గోవిందరెడ్డి, యువజన విభాగం మండల అధ్యక్షుడు గణపతిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

శ్రీరంగరాజపురం: జీడీ నెల్లూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి, నేతలు, దళిత సంఘ నేతలతో కలిసి చిత్తూరు–పుత్తూరు జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. మండల కన్వీనర్ మణి, జెడ్పీటీసీ సభ్యుడు రమణప్రసాద్‌రెడ్డి, కాపు సంఘ అధ్యక్షుడు విజయాబాబు, కుప్పయ్య, జనార్దన్, మణి, మార్కొండయ్య, ముత్యాలు, రాజా, బాబు పాల్గొన్నారు.

జగనన్న కోలుకోవాలని ప్రార్థనలు

కార్వేటినగరం: జగనన్న త్వరగా కోలుకోవాలని బీసీ కాలనీలోని బేతేల్ షారోన్ చర్చిలో పాస్టర్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ప్రజాక్షేత్రంలో ఎదుర్కోలేకే దాడులు

కార్వేటినగరం: గాండ్ల మిట్ట కూడలిలో ఎంపీపీ లత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందులో ఎమ్మెల్యే అభ్యర్థి కళత్తూరు కృపాలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు, ధనంజయవర్మ, చందురాజు, శేషాద్రి,శివప్రకాష్ మొదలి, దివ్య, లోకనాథరెడ్డి, సుబ్రమణ్యం, పట్నం ప్రభాకర్‌రెడ్డి సాయి పాల్గొన్నారు.


శ్రీరంగరాజపురంలో వైఎస్సార్‌సీపీ నేతలు


వెదురుకుప్పంలో..


నింద్రలో నిరసన తెలుపుతున్న నేతలు


పెనుమూరులో..


బలిజకండ్రిగలో..

కార్యకర్తలే పార్టీకి బలం

విజయపురం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని మంత్రి ఆర్కే రోజా సొదరుడు రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన కేవీపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేసి, మంత్రి ఆర్కే రోజాను గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలు చూశారన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి రూ.2 లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. అలాగే నగరి నియోజకవర్గంలో మంత్రి ఆర్‌కే రోజా చేసిన అభివృద్ధి గత 40 ఏళ్లలో ఏ రాజకీయ నాయకుడు చేయలేదన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపినాథ్, వైస్ ఎంపీపీ బాలాజీ, హరినాయుడు, శివరాజు, రాజగోపాల్, సర్పంచ్ రజిని, హరినాయుడు, గోవర్ధన్‌నాయుడు, బాలసుబ్రమణ్యంనాయుడు, అరుణాచలం, బూత్ కన్వీనర్ రాజ్‌గోపాల్, భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ బాబు, కుమార్‌రెడ్డి, సర్పంచ్ సుధాకర్, శివయ్య, బెన్నీ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు శ్రీరాముడు


ధ్వజస్థంభ ప్రతిష్టాపనలో మంత్రి రోజా దంపతులు

పుత్తూరు: స్థానిక కోందడరామస్వామి ఆలయంలో ఆదివారం జరిగిన ధ్వజస్థంభ ప్రతిష్టాపన, పుష్కర కుంభాభిషేకంలో మంత్రి రోజా సెల్వమణి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతకు ముందు మంత్రి రోజాకు ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అలాగే ఆమె వడమాలపేట మండలం నెన్నూరు వెంకటరెడ్డి కండ్రిగలో ఆదిపరాశక్తి అంకమ్మ మహాచండీ యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆదిపరాశక్తి అంకమ్మ ఆలయంలో ప్రత్యేక అభిషేకం, చండీ పారాయణం, లలిత సహస్ర కుంకుమార్చన, రుద్రాస్వాహా కార హోమం, పూర్ణాహుతి పూజలు నిర్వహించారు.

ప్రమాద నివారణే ఉత్తమ బీమా

నగరి : అగ్ని ప్రమాద నివారణే ఉత్తమ బీమా అని ఫైర్ ఆఫీసర్ డి.సుబ్బరాజు అన్నారు. ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకుని ఫైర్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 1944 ఏప్రిల్ 14న బొంబాయి ఓడరేవులో జరిగిన అగ్ని ప్రమాదంలో 336 మంది ప్రజలతో పాటు, 66 మంది అగ్నిమాపక సిబ్బంది కూడా చనిపోవడం జరిగిందని అందుకే ఏటా ఏప్రిల్ నెల 14 నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు. అగ్నిప్రమాదాలు నిర్లక్ష్యం కారణంగానే జరుగుతాయన్నారు. కాల్చిన అగ్గిపుల్లలను ఆర్పివేసి బయట పడేయాలని సూచించారు. ఇలాంటి చిన్న విషయాల్లో అజాగ్రత్తగా వ్యవహరించడం పెనుప్రమాదాలకు దారి తీస్తాయన్నారు. ఆర్ఎంఓ కార్తిక్ మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది సేవలను ప్రశంసించారు. కరపత్రాలను విడుదల చేసి సిబ్బందికి అందించారు. కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.